క్లుప్తంగా

ఆల్ ఇండియా బ్యాడ్మింటన్ పోటీలకు డెంటల్ విద్యార్థినులు


పోటీలకు ఎంపికైన విద్యార్థినులు

తగరపువలస: ఈ నెల 21 నుంచి 25 వరకు తమిళనాడు రాష్ట్రంలోని దిండిగల్‌లో జరగనున్న ఆల్ ఇండియా బాల్ బ్యాడ్మింటన్ వుమెన్స్ చాంపియన్‌షిప్ పోటీలకు సంగివలస అనిల్ నీరుకొండ డెంటల్ కళాశాల విద్యార్థినులు ఎంపికయ్యారు. విజయవాడలోని డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్య విశ్వవిద్యాలయం అంతర కళాశాలల నుంచి సిద్ధార్థ మెడికల్ కళాశాలలో ఈ ఎంపిక పోటీలు నిర్వహించారు. ఇందులో అనిట్స్‌కు చెందిన కె.వెంకట గాయిత్రి, జి.సిరి, ఎ.జ్యోతి మణిమాల ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వీరిని కళాశాల డీన్ డాక్టర్ పీవీ సుధాకర్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎల్.వంశీకృష్ణా రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీధర్ రెడ్డి, స్పోర్ట్స్ సెక్రటరీ డాక్టర్ నరేష్ తదితరులు అభినందించారు.

గ్రామాల్లో పోలీసుల ఫ్లాగ్ మార్చ్


అనంతవరం రోడ్డులో మార్చ్ నిర్వహిస్తున్న పోలీసులు, సీఎస్‌ఎఫ్ బలగాలు

పద్మనాభం : సాధారణ ఎన్నికల్లో భాగంగా పద్మనాభం సీఐ సీహెచ్ శ్రీధర్, ఎస్ఐ జె.రమేష్, సీఎస్ఎఫ్ పోలీస్ బలగాలు పలు గ్రామాల్లో బుధవారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. అనంతవరం, పెంట, గొల్లపాలెం, పాత కొవ్వాడ, కొత్త కొవ్వాడ, గంధవరం, మద్ది, బాందేవపురం, విలాస్కాన్‌పాలెం, విజయరాంపురం, కోరాడ, బుడ్డువలస, లింగన్నపేట, గెద్దపేట, బి.ఆర్.తాళ్లవలస, ఐనాడ గ్రామాల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ప్రశాంత ఎన్నికలకు అందరూ సహకరించాలని కోరారు

బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి


మాట్లాడుతున్న డీఆర్‌డీఏ పీడీ శోభారాణి

పద్మనాభం : గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకుంటే ఆరోగ్యకర సమాజం ఏర్పడుతుందని డీఆర్‌డీఏ పీడీ శోభారాణి సూచించారు. వైఎస్సార్ క్రాంతి పథం కార్యాలయంలో ఆరోగ్యం, పోషణపై గ్రామైక్య సంఘ సభ్యులకు రెండు రోజుల నుంచి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. వాటిని బుధవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా శోభారాణి మాట్లాడుతూ కిశోరీ బాలికలతో సంఘాలు ఏర్పాటు చేసి శుభ్రతపై అవగాహన కల్పించాలన్నారు. బాలబాలికలకు సమాన అవకాశాలు కల్పించాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల నుంచి 1000 పీరియడ్ సేవలను పూర్తి స్థాయిలో గర్భిణులు, బాలింతలు అందిపుచ్చుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏపీఎం ప్రభాకర్, రిసోర్సుపర్సన్లు రేణుకా శ్రీగౌరి, రంగారావు పాల్గొన్నారు.

విద్యా వ్యవస్థలో సంస్కరణలు

ఆనందపురం: విద్యా వ్యవస్థలో సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నూతన సంస్కరణలు ప్రవేశపెట్టారని వైఎస్సార్ సీపీ యువజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి ఇల్లాపు వెంకట జగన్ అన్నారు. మండలంలోని గొట్టిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వసంతోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నాడు - నేడు పనులతో ప్రభుత్వ పాఠశాలలను సుందరంగా తీర్చిదిద్దారన్నారు. ఈ ఏడాది పదో తరగతి పరీక్షల్లో గొట్టిపల్లి హైస్కూల్ నుంచి జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిస్తే రూ.లక్ష, మండల టాపర్‌గా నిలిస్తే రూ.10 వేలు, పాఠశాల స్థాయిలో అధిక మార్కులు వచ్చిన వారికి రూ.5వేలు అందజేస్తానని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ గంటా జగదీశ్వరరావు, హెచ్ఎం రుత్తల సన్యాసిరావు పాల్గొన్నారు.

రూ.500 కోట్లతో అభివృద్ధి పనులు

- అన్ని వర్గాల ప్రజలకూ మేలు
- ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు


జీవీఎంసీ 3వ వార్డులో ఆవిష్కరించిన శిలాఫలకం వద్ద ఎమ్మెల్యే శ్రీనివాసరావు


అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

భీమునిపట్నం: భీమిలి నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా అభివృద్ధి జరిగిందని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. జీవీఎంసీ 3వ వార్డు పరిధిలో రూ.1.29 కోట్లతో వివిధ ప్రాంతాల్లో కాలువలు, సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, కమ్యూనిటీ హాలు నిర్మాణ పనులకు బుధవారం సాయంత్రం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నియోజకవర్గాన్ని రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలపడమే లక్ష్యంగా తాను పని చేస్తున్నానని చెప్పారు. ఇప్పటి వరకు భీమిలి జోన్‌లోని నాలుగు వార్డుల్లో రూ.500 కోట్లకుపైగా నిధులతో అభివృద్ధి పనులు చేశామని తెలిపారు. పనుల్లో ఎక్కడా అవినీతికి తావులేకుండా చేపట్టామన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారం కూడా ఎంతో ఉందన్నారు. అన్ని వర్గాల ప్రజలూ లబ్ధి పొందాలని, అన్ని ప్రాంతాలూ అభివృద్ధి చెందాలని సీఎం జగన్ పాలన సాగిస్తున్నారన్నారు. అందరూ సంతోషంగా వుండాలంటే సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని మరోమారు ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో తనను ఎమ్మెల్యేగా, బొత్స ఝాన్సీ లక్ష్మిని ఎంపీగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి, కార్పొరేటర్ గంటా అప్పలకొండ, ఏఈ సుమన్, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

పగటి వేషగాళ్ల మాటలు నమ్మొద్దు

కొమ్మాది : ఎన్నికలు సమీపిస్తున్న వేళ పగటి వేషగాళ్ల రూపంలో ప్రతిపక్ష నాయకులు వస్తారని, వారి మాయ మాటలు నమ్మొద్దని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. జీవీఎంసీ 6వ వార్డు జీసీసీ లే అవుట్‌లో సుమారు కోటి రూపాయలతో చేపట్టనున్న పనులకు ఆయన బుధవారం శంకుస్థాపన చేశారు. ఓజోన్ వ్యాలీ లే అవుట్ పరిధిలో బహిరంగ వ్యాయామశాల, వాకింగ్ ట్రాక్, ప్లేగ్రౌండ్, టీచర్స్ లే అవుట్‌లో సీసీ రోడ్లు, కాలువల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో టీడీపీ ప్రభుత్వం మహిళలకు రుణమాఫీ, సున్నావడ్డీ రాయితీ వంటి పథకాలు అమలు చేస్తామని మోసం చేసిందని గుర్తు చేశారు. ప్రభుత్వం ఎన్ని సంక్షేమ పథకాలు అమలు చేసినా ప్రతిపక్షాలు, ఎల్లో మీడియా బురద జల్లే ప్రయత్నాలు చేస్తున్నాయని అన్నారు. మోసం చేసేవాడు కావాలో మేలు చేసేవాడు కావాలో ఓటు వేసే ముందు ఆలోచించుకోవాలి కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ వార్డు అధ్యక్షుడు బొట్టా అప్పలరాజు, నాయకులు సియాద్రి కనకరాజు, వంకాయల మారుతీ ప్రసాద్, పోతిన ఎల్లాజీ, పోతిన పాత్రుడు, అప్పన్న పాల్గొన్నారు.

గీతాంజలి మృతికి కారణమైన వారిని శిక్షించాలి


తగరపువలస మెయిన్‌రోడ్డులో ర్యాలీ నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం ప్రతినిధులు

తగరపువలస : తెనాలికి చెందిన వివాహిత గొల్తి గీతాంజలిని సోషల్ మీడియా వేదికగా వేధించి ఆమె బలవన్మరణానికి కారణమైన టీడీపీ, జనసేన కిరాయి మూకను కఠినంగా శిక్షించాలని వైఎస్సార్ సీపీ మహిళా విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి డబ్బీరు ప్రశాంతి కోరారు. బుధవారం సాయంత్రం అంబేడ్కర్ కూడలిలో వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం ఆధ్వర్యంలో గీతాంజలికి కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ పాలనలో అయిదేళ్లుగా మహిళలందరికీ జరుగుతున్న మేలును చూసి ఓర్వలేని వారే గీతాంజలిని పొట్టన పెట్టుకున్నారన్నారు. దీనికి చంద్రబాబు, లోకేష్, పవన్ బాధ్యత వహించాలన్నారు. ఇలాంటి వారు సమాజంలో ఉండటానికి అర్హులు కాదన్నారు. ఆమె కుటుంబానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అండగా ఉండడంతో మేలు జరుగుతుందన్నారు. రెండో వార్డు ఇన్‌చార్జి శిల్లా సరళారాణి మాట్లాడుతూ తనకు కలిగిన లబ్ధిని గీతాంజలి ఆనందంగా పంచుకుంటే ఓర్వలేని ప్రతిపక్షాలు బలి తీసుకున్నాయన్నారు. రాష్ట్ర ప్రజలంతా కౌరవులు వంటి చంద్రబాబు, లోకేష్, పవన్‌ను తరిమికొట్టాలన్నారు. పోలీసులు నిందితులను గుర్తించి భవిష్యత్‌లో ఏ ఆడబిడ్డకు ఇలాంటి దుస్థితి కలగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జీరు సుజాత, చిల్ల ప్రమీల, జి.సృజన, చేట్ల అప్పలసూరమ్మ, జీరు పద్మ, దుర్రి రామయ్యమ్మ, కొయ్య వెంకటలక్ష్మి, మద్ది మహాలక్ష్మి, పీఏసీఎస్ అధ్యక్షుడు అక్కరమాని రామునాయుడు, వార్డు అధ్యక్షుడు చిల్ల భాస్కరరెడ్డి, ప్రధాన కార్యదర్శి చిప్పాడ వెంకటేష్, బింగి హరికిరణ్‌రెడ్డి, తమ్మిన కూర్మారావు, తెడ్లాపు అప్పలరాజు, వాసుపల్లి నరేంద్ర, చేట్ల శ్రీనివాసరెడ్డి, కంచుబోయిన వెంకటరావు, ఊడికల శ్రీరామమూర్తి, డెక్కతి శ్రీనివాసరెడ్డి, కుమిలి సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

కవయిత్రి మొల్లకు నివాళి


మొల్ల చిత్రపటానికి నివాళులర్పిస్తున్న శాలివాహన సేవా సంఘం ప్రతినిధులు


మొల్ల చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బెటాలియన్ అధికారులు

తగరపువలస : కవయిత్రి మొల్ల జయంతి సందర్భంగా జిల్లా శాలివాహన సేవా సంఘం ప్రతినిధులు సంతపేట, పాండ్రంగిలో ఆమె చిత్రపటానికి బుధవారం నివాళులర్పించారు. ఆజన్మ బ్రహ్మచారిణి అయిన మొల్ల రామాయణాన్ని తనదైన శైలిలో రచించినట్టు గుర్తు చేసుకున్నారు. తన రచనల్లో శ్రీనాథుని స్మరించిందన్నారు. సంఘం జిల్లా అధ్యక్షుడు అరటికోట్ల వెంకటేష్, కోశాధికారి తాటిపూడి శ్రీనివాసరావు, కొప్పాక రామకృష్ణ, తాటిపూడి నర్సిబాబు, ఊసెట్టి రమణ, అరటికోట్ల రాంబాబు, కొప్పాక నారాయణరావు, అమలాపురం అప్పల సత్యం, పాట్నూరు రవి, అరటికోట్ల శ్రీను, బుడుమూరు సతీష్, జామి అప్పలరాజు, తాటిపూడి తవిటినాయుడు నివాళులర్పించారు.

పీఎం పాలెం : కవయిత్రి మొల్ల జయంతిని బక్కన్నపాలెం ఏపీఎస్‌పీ 16వ బెటాలియన్‌లో బుధవారం ఘనంగా నిర్వహించారు. కమాండెంట్ గౌతమి సాలి ఆధ్వర్యంలో మొల్ల చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బెటాలియన్ అదనపు కమాండెంట్ సీహెచ్‌వీఎస్ పద్మనాభరాజు మాట్లాడుతూ రామాయణ మహా కావ్యం సరళమైన తెలుగు భాషలో రచించిన గొప్ప కవయిత్రిగా మొల్ల చరిత్రలో స్థానం సంపాదించుకున్నారని కొనియాడారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ జి.ఇలయసాగర్, డీఎస్పీ ఎస్.దేవానంద్, తదితరులు పాల్గొన్నారు.

తగరపువలస: భీమిలి మండలం తాటితూరు శాలివాహన యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో తొలి తెలుగు కవయిత్రి మొల్ల జయంతి వేడుకలు బుధవారం నిర్వహించారు. సంఘం వైస్ ప్రెసిడెంట్ తాటిపూడి కొండలరావు, ప్రధాన కార్యదర్శి తాటిపూడి త్రినాథ్, కోశాధికారి తాటిపూడి పైడిరాజు, మహిళా ప్రతినిధులు ఊసెట్టి నారాయణమ్మ, దుర్గ, తాటిపూడి లక్ష్మి, శాంతిరత్నం, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పది నిమిషాలు ఆలస్యంగా ఫిజిక్స్ - 2 ప్రశ్నాపత్రం

తగరపువలస : ఆనందపురం మండలం బోయిపాలెం కూడలిలోని ఈస్టర్న్ విశాఖ జూనియర్ కళాశాల కేంద్రంగా బుధవారం జరిగిన ఫిజిక్స్ - 2 ఇంటర్మీడియట్ పరీక్షకు సంబంధించి నిర్వాహకులు పది నిమిషాలు ఆలస్యంగా ప్రశ్నాపత్రం అందించారు. ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు పరీక్ష జరగాల్సి వుంది. ప్రశ్నాపత్రం ఆలస్యంగా ఇవ్వడంతో విద్యార్థుల కోరిక మేరకు నిర్వాహకులు 12.10 వరకు పరీక్ష రాసేందుకు అనుమతిచ్చారు.

ఎమ్మెల్యే పర్యటన నేడు

పద్మనాభం : పద్మనాభం మండలంలోని పలు గ్రామాల్లో ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు గురువారం పర్యటించనున్నారని ఎంపీడీవో బి.శైలజ తెలిపారు. అనంతవరంలో రైతు భరోసా కేంద్రం, వెల్‌నెస్ సెంటర్ ప్రారంభిస్తారని తెలిపారు. అనంతరం ఇదే గ్రామంలో జలజీవన్ మిషన్ పథకం కింద ఇంటింటికీ కుళాయిల నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. తదుపరి కొవ్వాడలో జల జీవన్ మిషన్ నిధులతో కుళాయిల నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారన్నారు. గంధవరంలో వెల్‌నెస్ సెంటర్, బాందేవపురంలో ఆర్‌బీకేను ప్రారంభిస్తారని తెలిపారు. పొట్నూరు, తునివలస గ్రామాల్లో జలజీవన్ మిషన్ పథకం కింద ఇంటింటికీ కుళాయిల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారని తెలిపారు.

ఆనందపురం: మండలంలోని రెండు గ్రామాల్లో గురువారం జలజీవన్ మిషన్ పథకం కింద ఇంటింటికీ కుళాయిల నిర్మాణానికి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు శంకుస్థాపన చేయనున్నారని ఎంపీడీవో అప్పలనాయుడు తెలిపారు. కొండ్యాం, కుసులవాడ పంచాయతీ రేగానిగూడెం గ్రామాల్లో ఎమ్మెల్యే పర్యటిస్తారని తెలిపారు.

‘చేయూత’తో మహిళలకు ఆర్థిక భరోసా


లబ్ధిదారులకు నమూనా చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

కొమ్మాది : మహిళ బాగుంటే కుటుంబం బాగుంటుందని... కుటుంబం బాగుంటే రాష్ట్రం బాగుంటుందని నమ్మిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అధికారం చేపట్టినప్పటి నుంచి మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయాలనే ఉద్దేశంతో ‘వైఎస్సార్ చేయూత’ ప్రవేశపెట్టారని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. జీవీఎంసీ 4వ వార్డు నేరెళ్లవలసలో రూ.6.78 కోట్ల ‘వైఎస్సార్ చేయూత’ నమూనా చెక్కు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ చేయూతతో ఎందరో మహిళలకు ఆర్థిక భరోసా లభించిందన్నారు. గత టీడీపీ పాలనకు, ప్రస్తుత సీఎం జగన్ సంక్షేమ పాలనకు మధ్య వ్యత్యాసాన్ని ప్రతి మహిళా చూడాలని కోరారు. మహిళలకు అన్ని రంగాల్లో అవకాశాలు కల్పించి, అన్ని పథకాలు వారి పేరునే అమలు చేసిన ఏకైక ప్రభుత్వం వైఎస్సార్ సీపీ అన్నారు. ఎన్నికల వేళ సీఎం జగన్‌ను ఢీకొట్టలేక టీడీపీ, జనసేన, బీజేపీ ఒక్కటయ్యాయని, ఎన్ని పార్టీలు కలిసొచ్చినా 2024లో మరలా రాష్ట్రంలో ఎగిరే జెండా వైఎస్సార్‌సీపీదే అన్నారు. చంద్రబాబుకు అధికార దాహం తప్ప పరిపాలన అవసరం లేదన్నారు. బాబు అధికారం కోసం, పవన్ ప్యాకేజీ కోసం తప్ప రాష్ట్ర ప్రయోజనాల కోసం ఏనాడైనా ఆలోచించారా అని ప్రశ్నించారు. వారి మాయ మాటలు నమ్మి మోసపోవద్దని కోరారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి, కార్పొరేటర్ దౌలపల్లి కొండబాబు, వైఎస్సార్ సీపీ వార్డు అధ్యక్షుడు పాల రమణారెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జి బోర రామకృష్ణ, రాష్ట్ర యాత కార్పొరేషన్ డైరెక్టర్ బాడిదబోయిన రాములప్పడు పాల్గొన్నారు.

ప్రతీ గడపకు సంక్షేమ పథకాలు


చిల్లపేటలో బూత్ కమిటీల ప్రతినిధుల ప్రచారం


సంతపేటలో ప్రచారం చేస్తున్న నాయకులు

తగరపువలస : వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనా దక్షతతో ఐదేళ్లలో ప్రతీ పేదింటికి సంక్షేమ పథకాలు అందించినట్టు జీవీఎంసీ 2వ వార్డు అధ్యక్షుడు చిల్ల భాస్కరరెడ్డి అన్నారు. జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షుడు బింగి హరికిరణ్‌రెడ్డి ఆధ్వర్యంలో చిల్లపేటలో బుధవారం బూత్ కమిటీ సభ్యులు ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు నాయకత్వంలో నియోజకవర్గంలో భారీగా అభివృద్ధి జరిగిందని కొనియాడారు. ప్రతీ ఇంటికి అందిన సంక్షేమ పథకాలను వివరించారు. సీనియర్ నాయకులు జీరు వేణుగోపాల రెడ్డి, మునకాల ఆదినారాయణ రెడ్డి, చిల్ల సూరి, నరసయ్య రెడ్డి, డెక్కతి శ్రీనివాస రెడ్డి, చిల్ల రామకృష్ణ, చిల్ల సూరిబాబు, చిల్ల అప్పలరాము, ఎరుసు గోవింద్, చిల్ల సూర్యం, సరగడ వీరుబాబు, తదితరులు పాల్గొన్నారు.

- జీవీఎంసీ ఒకటో వార్డు సంతపేటలో వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జీవీ రమణ ఆధ్వర్యంలో బూత్ కమిటీల ప్రతినిధులు ఇంటింటా ప్రచారం చేశారు. ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. పథకాలు కొనసాగాలంటే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోమారు ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. జి.సృజన, గంటా నరసింగరావు, నీలాపు ప్రభ, తదితరులు పాల్గొన్నారు.

బంగారమ్మ తల్లికి పూజలు


పూజలందుకున్న బంగారమ్మతల్లి

తగరపువలస : భీమిలి మండలం లక్ష్మీపురం పంచాయతీలోని బంగారమ్మ ఆలయ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

విద్యార్థులకు హాల్ టికెట్ల పంపిణీ


విద్యార్థులకు హాల్ టికెట్లు అందజేస్తున్న హెచ్ఎం రాజబాబు, తదితరులు


విద్యార్థులకు హాల్ టికెట్లు అందిస్తున్న ఎంపీపీ రాంబాబు

మధురవాడ : చంద్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు 909 మంది విద్యార్థులు హాజరవుతున్నారు. ఆ విద్యార్థులకు పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు ఎం.రాజబాబు, పాఠశాల కమిటీ చైర్మన్ బి.మీనా తదితరులు హాల్ టికెట్స్ బుధవారం అందజేశారు. ఈ పాఠశాల నుంచి ఇంగ్లిష్ మీడియం 365 మంది బాలురు, 312 మంది బాలికలు, తెలుగు మీడియం 112 మంది బాలురు, 120 మంది బాలికలు హాజరవుతున్నారని రాజబాబు చెప్పారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు పిళ్లా.సూరిబాబు, ఎస్వీ జ్యోతిష్, కృష్ణ చంద్రిక, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఒత్తిడికి గురవ్వొద్దు

పద్మనాభం : పరీక్షలు రాసేటప్పుడు విద్యార్థులు భయపడకూడదని, ఒత్తిడికి గురవ్వొద్దని ఎంపీపీ కంటుబోతు రాంబాబు సూచించారు. మండలంలోని ఆర్‌వీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎఫ్ఏ పరీక్షలు మాదిరిగానే భయపడకుండా ఫైనల్ పరీక్షలు రాయాలని సూచించారు. మండలంలో 500 మార్కులు దాటిన వారికి మెరిట్ సర్టిఫికెట్లు అందజేస్తామన్నారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కోరాడ లక్ష్మణరావు మాట్లాడుతూ మండలంలో 500 మార్కులు దాటిన విద్యార్థులకు నగదు బహుమతులు అందిస్తానన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం విజినిగిరి శంకరరావు, వైఎస్సార్ సీపీ నాయకులు మరగడ అప్పారావు, సీర సూరప్పడు, మల్లపురెడ్డి సత్యనారాయణ పాల్గొన్నారు.

మహిళల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం


రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డిని సత్కరిస్తున్న మేయర్ గొలగాని హరివెంకటకుమారి, మాజీ ఎంపీ బొత్స ఝాన్సీలక్ష్మి

ఆరిలోవ: మహిళల ఆరోగ్యమే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ ధ్యేయమని రాజ్యసభ సభ్యుడు, ఆ పార్టీ రీజినల్ కో ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బుధవారం గురజాడ కళా క్షేత్రంలో వైఎస్సార్‌సీపీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కిమ్స్, మెడికవర్ సంయుక్తంగా ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 375 మందికి వైద్య పరీక్షలు చేసి, అవసరమైన మందులు అందజేశారు. ఈ సందర్భంగా వైవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ మహిళల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని తమ ప్రభుత్వం ఎన్నో పథకాలు అమలు చేస్తోందన్నారు. మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, మాజీ ఎంపీ, పార్టీ విశాఖ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి బొత్స ఝాన్సీలక్ష్మి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకొని అందుబాటులో ఉండేలా వార్డుల్లో ఆస్పత్రులు ఏర్పాటు చేశారన్నారు. ఈ సందర్భంగా నైట్ షెల్టర్లు అయిన టీఎస్సార్ కాంప్లెక్స్, భూపేష్‌నగర్, పెదవాల్తేరులో రెడ్‌క్రాస్ సొసైటీకి మూడు వాటర్ ఫిల్టర్లు అందజేశారు. అనంతరం రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డిని ఘనంగా సత్కరించారు.

అంగన్‌వాడీ కేంద్రాలతో ఆరోగ్యం


పౌష్టికాహార ప్రదర్శన తిలకిస్తున్న పీడీ జయదేవి

తగరపువలస : అంగన్‌వాడీ కేంద్రాలతో తల్లీబిడ్డ ఆరోగ్యంగా వుంటారని ఐసీడీఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ జయదేవి అన్నారు. భీమిలి మండలం తాళ్లవలస పంచాయతీ యాతపేట అంగన్‌వాడీ కేంద్రాన్ని బుధవారం ఆమె సందర్శించారు. ముందుగా చిన్నారుల ఆట వస్తువులు ప్రారంభించారు. అనంతరం పౌష్టికాహార ప్రదర్శనను తిలకించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఐదేళ్లుగా అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు, బాలింతలకు విలువైన పోషకాహారం అందిస్తోందన్నారు. కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ శారద, జిల్లా కో ఆర్డినేటర్ శ్రీనివాస్, సీఈపీవో శ్రీదేవి, సూపర్‌వైజర్ సరిత, అంగన్‌వాడీ కార్యకర్త మాధురి, సహాయకురాలు లక్ష్మి, మహిళా పోలీస్ సాయి లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఐసీ డీవో ఆత్మహత్య


సీవీ గణపతిరావు (ఫైల్)

తగరపువలస: భీమిలి బ్యాంక్ కాలనీకి చెందిన ఎల్ఐసీ డెవలప్‌మెంట్ ఆఫీసర్ చావలి వెంకట గణపతిరావు బుధవారం ఇంటి వద్ద పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. అతన్ని సంగివలస అనిల్ నీరుకొండ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించారు. అతనికి భార్య శ్రీదేవి, బీటెక్ పూర్తి చేసిన కుమారుడు భరద్వాజ్ ఉన్నారు. ఉదయం ఇంటి వద్ద నుంచే ఎల్ఐసీ ఏజెంట్లతో మాట్లాడిన గణపతిరావు అంతలోనే ఆత్మహత్యకు పాల్పడటానికి గల కారణాలు తెలియరాలేదు. ఇటీవల గుండెపోటుకు గురైన గణపతిరావు వెంటనే చికిత్స చేయించుకున్నారు. ఇంటి ఆవరణలో మొక్కలకు వినియోగించే పురుగు మందు తాగినట్టు తెలిసింది. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం తరలించి.. భీమిలి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రూ.20 లక్షలతో రోడ్డు నిర్మాణం


వెల్లంకిలో నిర్మించిన ప్రధాన రహదారి

ఆనందపురం : ఆ గ్రామానికి గల ప్రధాన రహదారి మురుగు కూపంగా వుండేది. రోడ్డంతా పెద్ద పెద్ద గోతులతో నడవడానికి ఇబ్బంది పడే పరిస్థితి. దీంతో స్థానికులు నిత్యం ఇబ్బందులు ఎదుర్కొనే వారు. ఇదీ మండలంలోని వెల్లంకి ప్రధాన రహదారి దుస్థితి. కాగా ఆ గ్రామంలో ‘గడప గడపకు మన ప్రభుత్వం’ కార్యక్రమం నిర్వహించిన ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు దృష్టికి రోడ్డు సమస్యను స్థానిక ప్రజాప్రతినిధులు తీసుకెళ్లారు. దీంతో ‘గడప గడపకు మన ప్రభుత్వం’ కార్యక్రమం కింద రూ.20 లక్షలు మంజూరు చేశారు. ఆ నిధులతో జాతీయ రహదారి నుంచి తాటిశెట్టి రమేష్ ఇంటి వరకు విశాలమైన సిమెంట్ రోడ్డు నిర్మించారు. చాలా కాలంగా ఉన్న సమస్య పరిష్కారం కావడంతో ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావుకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.